క్లుప్తంగా

కట్ర్యాల మల్లన్న జాతరకు ఆహ్వానం



వర్ధన్నపేట: మండలంలోని కట్ర్యాల గ్రామంలో ఆదివారం నుంచి మూడ్రోజులపాటు జరగనున్న శ్రీమల్లికార్జునస్వామి (మల్లన్న) జాతరకు రావాల్సిందిగా కోరుతూ ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుకు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి గౌరవ అధ్యక్షుడు గుజ్జ రవీందర్‌రెడ్డి ఆదివారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా జాతర ఉత్సవ కమిటీని ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అధికారికంగా ప్రకటించారు. అధ్యక్షుడుగా కట్ట వెంకటయ్య, గౌరవ అధ్యక్షుడిగా గుజ్జ రవీందర్‌రెడ్డి, నలుగురు సభ్యులతో కమిటీ జాబితాను ఎమ్మెల్యే అందచేశారు. తదనంతరం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, నాయకులు చోటే, నరుకుడు వెంకటయ్య, బండారి సతీశ్, కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, పులి అనిల్, పోశాల వెంకన్న, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, జాటోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాకాల ఆయకట్టులో సాగుపై సందిగ్ధం



ఖానాపురం: పాకాల ఆయకట్టు పరిధిలో సాగు విషయంలో సందిగ్ధం నెలకొంది. కొద్ది రోజులుగా రెండు కాల్వలకు నీరు రావడం లేదు. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఈ క్రమంలో కొందరు రైతులు మనుబోతులగడ్డ శివారులోని సంగెం కాల్వ వద్దకు వెళ్లి కాల్వ ద్వారా నీరు రాకుండా మట్టిని అడ్డుగా పోశారు. ఈ విషయం తెలిసి బుధరావుపేటకు చెందిన పలువురు రైతులు వేరే రైతులు అడ్డుకట్ట వేసిన ప్రాంతానికి వెళ్లారు. ఈ క్రమంలో మట్టితో అడ్డుకట్ట వేసిన, ఇతర రైతులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం బుధరావుపేట రైతులు అడ్డుగా ఉన్న మట్టిని జేసీబీ సహాయంతో తొలగించారు. తైబందీ ప్రకటించిన తర్వాత కాలువల నుంచి నీరు రాకుండా అడ్డుకట్టలు పోయడం సరికాదని రైతులు వాపోతున్నారు. నార్లు పోసుకున్న తర్వాత నీరు రాకపోతే తాము నష్టపోతామని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి సాగుపై స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

ముదిరాజ్ కులస్తుల అభివృద్ధే లక్ష్యం



సంగెం: అన్ని రంగాల్లో ముదిరాజ్ కులస్తులు అభివృద్ధి చెందడమే ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) లక్ష్యమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ స్పష్టం చేశారు. మండలంలోని నార్లవాయి గ్రామంలో అసోసియేషన్ స్టిక్కర్లను ఆదివారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ముదిరాజ్ కులస్తులందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఆత్మగౌరవాన్ని చాటేలా 'మన ఆత్మగౌరవం–మన సామాజిక వర్గం' నినాదాన్ని స్టిక్కర్ల పంపిణీ చేపట్టినట్టు తెలిపారు. ఐక్యత, ముదిరాజ్ భావజాల వ్యాప్తి, సాధికారత దిశగా అసోసియేషన్ పని చేస్తుందని చెప్పారు. అసోసియేషన్ సూచనలు, సలహాలు వినియోగించుకుని యువత విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, ఇతర అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నీరటి రాజు, బోనాల రమేశ్, సింగారపు రామకృష్ణ, పెండ్యాల కృష్ణ, దండు చిరంజీవి, పసుల అశోక్, సాంబయ్య, నాగరాజు, రాజ్‌కుమార్, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

చెన్నారావుపేట: మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య రాంసింగ్ (72) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా అతడి మృతదేహానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, సర్పంచ్ తూటి పావని ఆదివారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పులిశెరు రాజేందర్, మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేశ్ యాదవ్, కుండె కుమారస్వామి, సంపత్‌రెడ్డి, ఉపసర్పంచ్ బాజోత్ వీరన్న నాయక్, మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా ఘనంగా భోగి



నర్సంపేట : సిద్ధార్థ కాలనీలో భోగి మంటలు ఏర్పాటు చేసిన కాలనీవాసులు



ఖానాపురం : కొత్తూరులో భోగి మంటలు వేసిన యువకులు



నెక్కొండ: భోగి మంటలు వేసిన శ్రీనగర్ కాలనీవాసులు

ఆనందం కలిగించింది



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కాలనీలో భోగి వేడుకలు జరుపుకోవడం ఆనందం కలిగిస్తుంది. కాలనీవాసులంతా ఒకచోట చేరి వేడుకలు జరుపుకోవడం గొప్ప అనుభూతినిచ్చింది.

-తూటి శ్రీనివాస్, రైస్ మిల్లర్

ఏటా ఐక్యతను చాటుకుంటున్నాం



కాలనీలో ఏటా వేడుకలను జరుపుకోవడం కాలనీవాసుల ఐక్యతకు చాటుతోంది. సంక్రాంతితోపాటు వినాయక చవితి, ఇతర పండుగలను అంతా కలిసి నిర్వహించుకుంటాం.

-ఇదునూరి హైమవతి, కాలనీవాసి

జీవితాల్లో వెలుగులు నింపాలి



భోగి మంటలు ప్రతీఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని ఆశిస్తున్నాం. కాలనీలోని అన్ని కుటుంబాలు ఒకేచోట భోగి మంటలు ఏర్పాటు చేసి ఐక్యతను చాటడం ఆనవాయితీగా కొనసాగుతోంది.

-వడ్డేపల్లి నర్సింహారావు, కాలనీవాసి

సాక్షి నెట్‌వర్క్ : నర్సంపేట, వర్ధన్నపేట, నెక్కొండ, దుగ్గొండి, ఖానాపురం, చెన్నారావుపేట, తదితర మండలాల్లో మండలంలోని ఊరూరా ప్రజలు భోగి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు తెల్ల వారుజామునే మంగళస్నానాలు ఆచరించి ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. మహిళలు తెల్ల వారకముందే ఇళ్ల ముందు ముగ్గులు వేశారు. గొబ్బెమ్మలను అలంకరించారు. భోగి మంటలు ఏర్పాటు చేసి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గంగిరెద్దుల వాళ్లు, హరిదాసులు ఇంటింటికీ తిరుగుతూ సందడి చేశారు. చిన్నారులు, పెద్దలు గాలి పటాలను ఎగరేశారు.

సిద్ధార్థ కాలనీలో కలిసికట్టుగా..

నర్సంపేటలోని సిద్ధార్థ కాలనీలో ఏటా కలిసికట్టుగా భోగి వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఆదివారం నాడు కాలనీవాసులంతా ఒకచోట చేరి భోగి మంటలు వేసి సందడి చేశారు. కుటుంబాలతో సహా ఉత్సాహంగా పాల్గొని పండగ చేసుకున్నారు. సిద్ధార్థ సంస్థల బాధ్యులు గోగుల ప్రభాకర్‌రెడ్డి భోగి మంటలను ప్రారంభించగా డిప్యూటీ తహసీల్దార్ ఆకుల రవి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, మాధవరావు, కాలనీవాసులు పాల్గొన్నారు.



దుగ్గొండి: ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళ



వర్ధన్నపేటలో..



చెన్నారావుపేటలో..

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



నల్లబెల్లి : విజేతకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు



చెన్నారావుపేట : ముగ్గులను పరిశీలిస్తున్న న్యాయనిర్ణేతలు

పర్వతగిరి: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంధ్య, రేణుక విజేతలుగా నిలువగా వారికి కేఆర్ ఫౌండేషన్ అధినేత కేఆర్.సౌమ్య దిలీప్‌రాజ్ ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల అనిల్, ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దిలీప్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నీరటి ప్రశాంత్, నాయకులు పిట్టల లోకేశ్, గొడుగు వినయ్, పిట్టల గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

నల్లబెల్లి: మండలంలోని నందిగామలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు ఉత్సహంగా పాల్గొని వివిధ రకాల రంగవల్లులు వేశారు. న్యాయనిర్ణేతలు ముగ్గులను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మర్రి రాజు మాట్లాడారు. మహిళల ప్రతిభను వెలికి తీసేలా ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. బండి సంధ్యకు మొదటి, బత్తిని శిరీషకు ద్వితీయ, విజయరాణికి తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జంగిలి మోహన్, గండు రాయకొంరు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో..

చెన్నారావుపేట: మండల కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీలో ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకుడు కంది కృష్ణచైతన్య ఆర్థికసాయంతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. న్యాయనిర్ణేతలుగా ఉప్పునూతుల రాజు, వాకిటి విక్రమ్ వ్యవహరించి విజేతలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు బారెపాక నవీన్, ప్రధాన కార్యదర్శి జంగిలి అజయ్, సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సాధు నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యం పెంచేలా క్రీడాపోటీలు

చెన్నారావుపేట: గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో నైపుణ్యాలను పెంచేలా క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్టు కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు మహ్మద్ బాషుమియా తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లిలో ఆదివారం నిర్వహించిన డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడాస్ఫూర్తిని కొనసాగించేలా స్నేహభావంతో పోటీల్లో జట్లు తలపడాలని సూచించారు. విజేతలు ఓడిన వారిని ప్రోత్సహించాలని, ఓడిన జట్లు విజేతలను అభినందించాలని చెప్పారు. తద్వారా క్రీడాస్ఫూర్తిని చాటాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అందె వెంకటేశ్వర్లు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వట్టి తిరుపతిరెడ్డి, గ్రామ పెద్దలు వట్టి శ్రీనివాస్‌రెడ్డి, పరికి మధూకర్, ఊడుగుల రాజు, తదితరులు పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న అధ్యక్షుడు బాషుమియా

వేడుకగా చెన్నకేశవస్వామి గోదాదేవి కల్యాణం



చెన్నారావుపేట: కల్యాణం చేయిస్తున్న సర్పంచ్, ఇతరులు



వర్ధన్నపేట: గోదారంగనాథస్వామి కల్యాణం



దుగ్గొండి: నాచినపల్లి రామాలయంలో..

చెన్నారావుపేట: మండలంలోని లింగగిరిలోని పెద్దగుట్టపై శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి జాతరలో భాగంగా రెండో రోజు భోగి పండుగను పురస్కరించుకొని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి గోదాదేవి కల్యాణ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. మామిడి ఆకుల తోరణాలతో ఆలయాన్ని అలంకరించారు. సర్పంచ్ మాదారపు భస్కర్, గంగా, చీకటి స్వాతి–రాజు, బూర్గు సూరయ్య, విజయ దంపతులు ఆలయ కమిటీ బాధ్యులు పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకొచ్చి స్వామి వారికి సమర్పించారు. అనంతరం శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి–భూదేవి, శ్రీదేవి దేవతామూర్తుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి ఆలయ ఆవరణలో కల్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల సుదర్శనచార్యులు, రమణాచార్యుల వేద మంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించారు. భక్తులు స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. నెక్కొండ సీఐ హతిరాం నాయక్, చెన్నారావుపేట ఎస్సై పస్తం శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీఐ హతిరాంనాయక్, ఎస్సై తోట మహేందర్ పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో మల్లం సాగర్‌గౌడ్, రాకం వేణు, ఉపసర్పంచ్ బూర్గు రాజశేఖర్, చీకటి పెద్ద వెంకటేశ్వర్లు, రాజు, దాసరి అశోక్, అనుముల అశోక్, తాడెం ప్రభాకర్, కార్యదర్శి, శ్యామ్ ప్రసాద్, దాసరి రమేశ్, నర్సింహరాములు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గోదా రంగనాథస్వామి కల్యాణం

వర్ధన్నపేట: పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాసంలో చివరి ఘట్టమైన శ్రీగోదా రంగనాథస్వామి కల్యాణాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. అర్చకులు కలకోట గోపాలచార్యులు, కలకోట శ్రవణాచార్యులు, రామాచార్యులు, శ్రీభాష్యం వెంకటరమణచార్యులు, శేషం రమణచార్యులు, ఆచ్చి శేషశయనాచార్యులు రంగనాథస్వామితో గోదాదేవి కల్యాణ ఘట్టాన్ని చేపట్టారు. ఉత్సవ విగ్రహాలను కల్యాణ మండపంలోకి మేళతాళాల నడుమ తీసుకొచ్చారు. తొలుత దేవతామూర్తుల విగ్రహాల శిరస్సులపై జిలుకర బెల్లం ఉంచి వేదమంత్రాల నడుమ కన్యాదానం, ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు కొడుకు దిలీప్‌రాజ్ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

నాచినపల్లిలో..

దుగ్గొండి: మండలంలోని నాచినపల్లిలోని శ్రీ సీతారామచంద్రస్వామి, కేశవాపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో గోదా సమేత రంగనాయకుల కల్యాణం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. కార్యక్రమంలో కంది సరళ–జితేందర్‌రెడ్డి, బొమ్మినేని స్వర్ణలత–శ్రీనివాసరెడ్డి, బైరెడ్డి నిరంజనాదేవి–తిరుపతిరెడ్డి, ఆర్చకులు యాదగిరి రమేశ్‌మూర్తి, నాగేందర్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం: మండలంలోని బుధరావుపేట వెంకటేశ్వరస్వామి, ఖానాపురంలోని సీతారామచంద్రస్వామి ఆలయాల్లో గోదాదేవి–రంగనాయకుల కల్యాణ వేడుకలు నిర్వహించారు. సుప్రభాతసేవ, భగవతారాధన, మంగళస్నానాల తోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమాల్లో పగడాల రాంనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి



మాట్లాడుతున్న కుమారస్వామి

వర్ధన్నపేట: జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని దళిత నిరుద్యోగ సంక్షేమ సంఘం (డీఎన్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జనాభాలో 4 శాతమున్న అగ్ర కులాలకు 10 శాతం రిజర్వేషన్లు, దళితులకు తక్కువ శాతం రిజర్వేషన్లు ఉండడం దారుణమన్నారు. ఈనెల 31 నుంచి ఫిబ్రవరి 9 వరకు జరగనున్న పార్లమెంటరీ సమావేశాల్లో రిజర్వేషన్లు దళితులకు 15 శాతానికి, 60 శాతమున్న బీసీలకు చట్టసభల్లో 60 శాతం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహాలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని, ప్రోత్సాహకాలు అందజేయాలని ఆకాంక్షించారు. సమావేశంలో నాయకులు తుమ్మల కిషన్, సతీష్, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



దుగ్గొండి: అక్షింతలు అందజేస్తున్న అర్చకులు, గ్రామస్తులు



ఖానాపురం : శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



రాయపర్తి: బంధనపల్లిలో..



సంగెంలో..

దుగ్గొండి: మండలంలోని తిమ్మంపేటలో అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. తొలుత స్థానిక లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకుడు రాంకీచార్యులు, సర్పంచ్ మోడెం విద్యాసాగర్, హనుమాన్ భక్త మండలి ఆధ్వర్యంలో ఇంటింటికీ అక్షింతలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రడం రాజేందర్, గిన్నె భాస్కర్, మ్యాక రాజయ్య, భాషబోయిన రాజు, భూమ సదయ్య, నల్లగొండ రాజు, కొత్తపల్లి తరుణ్, దండు శ్రీనివాస్, కోరె చంద్రమౌళి పాల్గొన్నారు.

ఖానాపురం: మండలంలోని పెద్దమ్మగడ్డ గ్రామంలో ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ చేశారు. తొలుత అక్షింతలతో శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, రవి, నగేష్, రవి, సారంగం, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని బంధనపల్లి, మైలారం గ్రామాల్లో అయోధ్య రామమందిర పూజిత అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. మైలారంలో జెడ్పీటీసీ రంగు కుమార్, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంగెం: మండల కేంద్రంలో సంఘమేశ్వరాలయ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేశారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, సర్పంచ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సంపేట: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు అమలు చేయాలని మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని పాపన్న సెంటర్‌లోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆయన ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కల్లుగీత కార్పొరేషన్‌కు పాలకవర్గాన్ని నియమించడంతోపాటు రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని, మెడికల్ బోర్డు ఎత్తివేయాలని, గీత కార్మికులకు గీతబంధు ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్, నాయకులు సోత్తి సారయ్య, గొడిశాల సదానందం, గంప రాజేశ్వర్, రామగోని సుధాకర్, బూర వేణు, శీలం వీరన్న, మచ్చిక రాజు, మద్దెల సాంబయ్య, మచ్చిక నర్సయ్య, ఆరెల్లి శ్రీనివాస్, పంజాల వెంకట్, బొడిగే మల్లేశం, మాచర్ల దేవేందర్, దొంతి సంతోశ్, జూలూరి హరిప్రసాద్, మర్ద గణేశ్, కందుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం తీసిన 'భగీరథ' మ్యాన్‌హోల్

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ కీర్తినగర్ హౌసింగ్‌బోర్డు కాలనీలో మూత లేకుండా ఉన్న మిషన్ భగీరథ మ్యాన్‌హోల్ ఓ ఆటోడ్రైవర్ మృతికి కారణమైంది. సంబంధిత శాఖ ఏఈ నిర్లక్ష్యం కారణంగానే తన భర్త మృతి చెందాడని, అతడిపై చర్యలు తీసుకోవాలని మృతుడి భార్య స్వరూప పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాలిలా ఉన్నాయి.. ఎన్టీఆర్ నగర్‌కు చెందిన ఇటుకల మల్లేశం(51) ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆదివారం కీర్తినగర్ నుంచి ఆటోలో ఇంటికి వెళ్తుండగా బొడ్రాయి వద్ద మిషన్ భగీరథ కోసం తీసిన మ్యాన్‌హోల్‌పై మూతలేకపోవడంతో ఆటో ముందు భాగం అందులో కూరుకుపోయింది. ఈ ప్రమాదంలో మల్లేశంకు తీవ్రగాయాలు కాగా ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించారు. మల్లేశం అదే రోజు మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా మురళి



వర్ధన్నపేట: మండల కేంద్రానికి చెందిన పసునూరి మురళిని మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు వీరేందర్, వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మురళి విలేకరులతో మాట్లాడారు. రాబోయే రోజుల్లో బడుగుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు పదవి కట్టబెట్టిన వీరేందర్, పిడమర్తి రవిలకు కృతజ్ఞతలు తెలిపారు.